సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి దీప్తి

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సివిల్ జడ్జి దీప్తి

చందంపేట, ఫిబ్రవరి 21 : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సివిల్ జడ్జి దీప్తి అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవార కంబాలపల్లి గ్రామంలో మహిళలకు చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. భారత రాజ్యాం గంలో పొందుపర్చిన హక్కులు, విధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆడపిల్ల ఇంటికి దీపమని పేర్కొన్నారు.ఆడపిల్లలను చదువుల్లో ప్రోత్సహిస్తూ.. ఉన్న చదువులు చదివించాలన్నారు. కక్షిదారులు కోర్టు చుట్టూ తిరుగకుండా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీఎంహెచ్‌ఓ కొండల్‌రెడ్డి, డీఈఓ భిక్షపతి, డీఆర్‌డీఈ రాజ్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ సక్కుబాయి, తాసీల్దార్ శ్రీనివాసులు, భరోసా ఎస్ఐ అంజలి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కృష్ణ కుమారి, ఎంఈవో సామ్యానాయక్, సీడీపీఓ ఖాతీజాబేగం పాల్గొన్నారు.

సకాలంలో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలి : డీఎస్ఓ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21: రేషన్ కార్డు దారులకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు సూచించారు. పట్టణంలోని బాపూజీనగర్‌లో ఉన్న బియ్యం గోదాములను సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్ రావుతో కలిసి బుధవారం ఆయన సందర్శించి నిల్వలను పరిశీలించి మాట్లాడారు. రేషన్ డీలర్లకు ఈనెల 29లోపు బియ్యం సరఫరా చేయాలని ఆయన ఆదేశించారు. డీలర్లు కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ప్రతి నెల 5న రేషన్‌దుకాణం తెరిచి బియ్యం ఇచ్చేవారని అలా కాకుండా మార్చిలో 1 నుంచి షాపులు తెరిచి బియ్యాన్ని ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్‌సింగ్, గోదాం ఇన్‌చార్జి సుధాకర్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : గోదాము వద్ద అధికారులతో మాట్లాడుతున్న డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

• నిడమనూరు : మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదామును మిర్యాలగూడ ఆర్డీఓ జి.చెన్నయ్య పరిశీలించారు. నెలవారీ భౌతిక పరిశీలనలో భాగంగా గోదామును బుధవారం సందర్శించిన ఆయన సరుకుల నిల్వలు, రికార్డుల నమోదులో తేడాలను పరిశీలించారు. గోదాం లో బియ్యం నిల్వలు, సరఫరా తీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం నిల్వలకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట డీటీసీఎస్ ముక్తార్, గోదాం ఇన్‌చార్జి సత్యనారాయణ, సిబ్బంది తదితరులున్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం

మాట్లాడుతున్న కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 21: అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని స్థానిక కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భిక్షమయ్య మాట్లాడుతూ మాతృభాషా పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రపంచంలో ఉన్న 6700 భాషల్లో ఉత్తమమైన తమ మాతృ భాషా ద్వారా తమ భావాలను, అభిప్రాయాలను చెప్పుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఐక్యుఏసీ కోఆర్డినేటర్ రాంరెడ్డి, టి.వెంకటరమణ, కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

• తిరుమలగిరి(సాగర్) : మండలంలోని అల్వాల ప్రాథమిక పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి మండల నోడల్ అధికారి కొనమంచలి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎవరూ కూడా మాతృభాషను విస్మరించకూడదన్నారు. ప్రధానోపాధ్యాయులు రాపోలు పరమేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావని, బాలకృష్ణ, విజయలక్ష్మి, లింగమ్మ, నరేశ్, లావణ్య ఉన్నారు.

• హాలియా : చింతగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేమారెడ్డి మాట్లాడుతూ మాతృ భాష ఎంతో గొప్పదని, దాని మధుర్యాన్ని ముందు తరాలకు అందించాలి కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

మాడ్గులపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 21: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ తూనం శోభ బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాజీ సర్పంచ్ భర్త రవి గ్రామంలోని కొందరి వద్ద అప్పులు తీసుకోగా అప్పు ఇచ్చిన వారు ఇంటికి వెళ్లి అడిగారు. దాంతో మనస్తాపం చెందిన శోభ పురుగుల మందు (హిట్)ను తాగి తలుపులు వేసుకుంది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వారు ఆమెను నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ తెలిపారు.

స్వపరిపాలన దినోత్సవం లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

స్వపరిపాలన దినోత్సవం

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 21 : కనగల్ మండలం రేగట్టె ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ హోదాల్లో అధికారులను అనుకరించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎంఈఓ రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది
కర్నాటి కవిత, W/o. పాపిరెడ్డి, (V) (M) పెద్దవూర, నల్లగొండ జిల్లా, నివాసికి చెందిన లింకు డాక్యుమెంట్ (No.732/2010) అంగడిపేట X రోడ్ నుండి, పెద్దవూరకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది దొరికిన వారు సంప్ర||9542144585.

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

25న నకిరేకల్‌లో మెగా జాబ్ మేళా

• పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఫిబ్రవరి 21 : నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను నకిరేకల్ ఎమ్మె ల్యే వేముల వీరేశం బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం 10 గంటలకు నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొంటున్నాయని, 5 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. 35 ఏండ్లలోపు ఉన్న వారు అర్హులుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదనపు సమాచారం కోసం 9030047303, 964233368 నంబర్లను సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, నాయకులు రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, నకిరేకంటి నరేందర్, అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత నిర్మాణానికి రూ.10 లక్షలు : ఎమ్మెల్యే

మేదరి(మహేంద్ర) సంఘ భవన శాశ్వత నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం హామీనిచ్చారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని ఆ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జొర్రీగల శ్రీనివాస్, కల్లూరి సంతోష్, కల్లూరి ఆంజనేయులు, తుమ్మల యాకయ్య, జె. శ్రీనివాస్, చిన్నశంకర్, పెద్ద శంకర్, యాదమ్మ, సబితా రాణి పాల్గొన్నారు.

నేడు ఓపెన్ ఫోరం

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 21: కనగల్ మండలంలో ఉన్న 31 గ్రామపంచా యతీలో 1-3-2022 నుంచి 31-3-2023 వరకు ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై గురువారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎం పీడీఓ జయరాం బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరుగనున్న ఓపెన్ పోరానికి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరుకావాలని సూచించారు.

ముగ్గురికి బైండోవర్

కట్టంగూర్, ఫిబ్రవరి 21 : అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను కట్టంగూర్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ శ్రీను తెలిపిన వివరాల.. ప్రకారం ఉత్తరప్రదేశ్ చెందిన నౌషద్, సోమన్, అజాం నల్లగొండలో గదిని అద్దెకు తీసుకొని బైక్‌లపై ఊరూర తిరుగుతూ బట్టల విక్రయిస్తున్నారు. కట్టంగూర్ కల్మెర రోడ్డులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు తారసపడ్డారు. దాంతో వారిని విచారించగా పొంతనలేని సమాధానం చెప్పడంతో అదుపులోకి తీసుకొని స్టేషన్ తీసుకెళ్లారు. ముగ్గురిపై అనుమానాస్పద కేసు నమోదు చేసి తాసీల్దార్ గుగులోతు ప్రసాద్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 21 : కొండమల్లేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మల్లేపల్లి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అయ్యే గ్రామాలకు గురువారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ దేవోజీనాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

డ్రైనేజీలో పడి వృద్ధుడి మృతి

మునుగోడు, ఫిబ్రవరి 21: మం డలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి శంకరయ్య(72) మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరి గిన శుభ కార్యానికి వచ్చాడు. అనంతరం టీవీఎస్ మోపెడ్‌పై తన స్వగ్రామం వెళ్తుండగా కమ్మగూడెం మూలమలుపు వద్ద మోపెడ్ అదుపు తప్పి కిందపడి డ్రైనేజీలో పడిపోయాడు. వాహనదారులు అంబు లెన్స్‌కు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

110 గొర్రెలు చోరీ

నార్కట్‌పల్లి ఫిబ్రవరి 21: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారు గ్రీన్ సిటీ వెంచర్‌లో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు 110 గొర్రెలు ఎత్తుకెళ్లారు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చెర్వుగట్టు గ్రామానికి చెందిన రేగట్టె భూపాల్ రెడ్డి వ్యవసాయ భూమి వద్ద గ్రీన్ సిటీ వెంచర్ పక్కన షెడ్డులో 110 గొర్రెలు ఉండేవి. వాటిని పథకం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు గొర్రెలను అపహరించుకెళ్లారు. వీటి విలువ రూ. 11 లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విపంచి ఫౌండేషన్‌కు 200 పుస్తకాల వితరణ

చిట్యాల, ఫిబ్రవరి 21 : గ్రామీణ గ్రంథాలయాల ఏర్పాటుకు ఉద్యమిస్తున్న గుండ్రాంపల్లిలోని విపంచి ఫౌండేషన్‌కు హైదరాబాద్ బుక్ ఫెయిర్ బాధ్యులు 200 పుస్తకాలను బహూకరించారు. బుక్ ఫెయిర్ ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డిలు ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాసుకు ఈ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా పుస్తకాలు చదివే అలవాటును ప్రోత్సాహిస్తున్న ఫౌండేషన్ కృషిని అభినందించారు. పుస్తకాలను అందజేసిన ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలో మహిషాసురమర్ధిని అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మండల స్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎంపీటీసీ బాలూనాయక్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బండి నర్సింహ, కొర్ర అశోక్, పాశం లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, మర్రి రమేశ్ పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

• బీఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 21 : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని వేంకటేశ్వర కాలనీలో గల రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తి అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్, రమావత్ తులసీరాం నాయక్, మాడ్గుల యాదగిరి, రమావత్ కోటేశ్, ముడావత్ పాండు నాయక్, ముడావత్ వెంకట్‌నాయక్, జవాహర్‌లాల్, తోటపల్లి శ్రీను, రమావత్ శివనాయక్ పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

• నల్లగొండ ఎంపీపీ సమన్, జడ్పీటీసీ లక్ష్మయ్య

అధికారులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 21: గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అందుబాటులో ఉండి అన్ని రకాల సేవలు అందించాలని ఎంపీపీ మనిమద్దె సుమన్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలు విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో పారుశుధ్య సమస్య తలెత్తకుండా, వేసవిలో నీటి ఎద్దడి వంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీఓ ముజీబుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షఫీయోద్దీన్, ఏపీఎం వినోద పాల్గొన్నారు.

'విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 21: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి కోరారు. దేవరకొండ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని కోరారు. సమావేశంలో జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, టి.వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, దేవరకొండ అధ్యక్షుడు నర్సింహ, అంకం చంద్రమౌళి, లింగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్

దేవరకొండ రూరల్, ఫిబ్రవరి 21 :పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పడమటిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలోదేవరకొండ మాజీ ఎంపీపీ పల్లా నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండు రంగారావు, పల్లా దేవేందర్, వలమల్ల ఆంజనేయులు, ఝాన్సీ రాణి, పల్లా రంగారెడ్డి, బొడ్డుపల్లి అర్జున్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

25న వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం

హాలియా, ఫిబ్రవరి 18 : అనుముల మండలం మారేపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 25న ఆలయంలో స్వామివారి తిరు కల్యాణం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ అంబటినాగిరెడ్డి, అర్చకులు శేషాచార్యులు బుధవారం తెలిపారు. 26న రథోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు

• ఎంపీడీఓ శేషగిరి శర్మ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 21: వేసవిలో మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిం చవద్దని ఎంపీడీఓ శేషగిరి శర్మ అన్నారు. స్థానిక సమావేశ మందిరంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, జాతీయ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల తో మరుగుదొడ్ల నిర్మాణం, హరితహారం మొక్కలు, నర్సరీ సాగుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చేది వేసవి కాలమని, పలు దఫాలుగా హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా సరిపడా నీరు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. 1 వేసవిలో నీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీఓ వారారెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎంఏ జిల్లా కమిటీకి వైద్యరత్న బిరుదుల ప్రదానం

డాక్టర్ అనిత రాణికి సన్మానం

నీలగిరి, ఫిబ్రవరి 21: మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసో సియేషన్(ఐఎంఏ)జిల్లా కమిటీకి వైద్య రత్న బిరుదులను అందజేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం రాత్రి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవంతో ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లా కమిటీకి అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, కోశాధికారి డాక్టర్ ప్రవీణ్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ విశ్వజ్యోతి, సహాయ కార్యదర్శి డాక్టర్ కీర్తిరెడ్డికి వైద్యరత్న అవార్డులను మొమెంటోతో సన్మానించారు

పీఏపల్లి : అంగడిపేట లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

• ఎమ్మెల్యే బాలూనాయక్

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 21: గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఉపాధి హామీ, సీడీపీ నిధులలతో చిలకమర్రి, పీఏపల్లి, అంగడిపేట, వద్దిపట్ల, మేడారం, తిరుమలగిరి, దుగ్యాల గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యల్లయ్య నాయకులు ఏవీరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తేరా సత్యనారాయణరెడ్డి, పల్లె సత్యనారాయణ, సతీశ్‌రెడ్డి ,బోడియానాయక్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డీఎంఓ దుర్గయ్య

నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న వైద్య సిబ్బంది

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 21: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంఓ నల్లగొండ దుర్గయ్య అన్నారు. మండలంలోని ఇందుగుల గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పరిసరాలను పరిశీలించి ప్రజలకు తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు పలు పరీక్షలు నిర్వహించగా ఆర్థరైటిస్, జ్వర బాధితులను గుర్తించడం జరిగిందని 41 మందికి సంబంధించిన రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. దోమల నివారణకు సిబ్బంది పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రాజేశ్, ఇక్తియార్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎంపీహెచ్‌లు రామ్మోహన్‌చారి, రాజు, భవాని పాల్గొన్నారు.

పన్నులు చెల్లించని వారిపై చట్టరీత్యా చర్యలు

• నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలయ్య

నకిరేకల్, ఫిబ్రవరి 21: పట్టణ మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల పన్నులు చెల్లించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య హెచ్చరించారు. బుధవారం నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలయ్య మాట్లాడుతూ 2023-24 వరకూ ఇంటి పన్ను, నల్ల పన్ను, ట్రేడ్ లైసెన్లు, పాతబకాయిలు తప్పనిసరిగా చెల్లించాలని పట్టణ ప్రజలకు సూచించారు. సమావేశంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలో వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

నీలగిరి,ఫిబ్రవరి 21.నల్లగొండ రివర్‌నిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎఫ్‌సీఐ కార్యాలయంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎఫ్‌సీఐ డీఎం సుశీల్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి జిల్లాలో కనీసం ఒక దవాఖానను ఎంప్యానల్ చేసుకోవాలని ఎఫ్‌సీఐ సూచించినట్లు తెలిపారు. అందులో భాగంగానే శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. గురువారం కూడా గోదామ్‌లో శిబిరం నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరం100 మంది ఉద్యోగులకు వివిధ ఆరోగ్య పరీక్షలు చేశారను. రివర్ నిమ్స్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వీరారెడ్డి, కేఎన్‌కే ప్రసాద్, కేకే షా, విద్యాసాగర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ప్రియుడి ఇంటి ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న ప్రియురాలు

శాలిగౌరారం, ఫిబ్రవరి 21: మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన దెప్పెల్లి ఝాన్సీ, ఇంద్రకంటి వెంకటేశ్ నాలుగేండ్లుగా ప్రేమించుకున్నారు. ఇరువురి కు టుంబ పెద్దలు కూడా ఒప్పుకోవడంతో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ క్రమంలో వెంకటేశ్ పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడు. దాంతో యువతి చేసేదేమీ లేక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. పోలీసులు ఇద్దరిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు వెంకటేశ్‌లో మార్పు రాలేదు. దాంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ ఝాన్సీ వెంకటేశ్ ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. ధర్నాకు గ్రామస్తులు మద్దతు తెలిపారు.

అసైన్డ్ భూమిని ప్లాట్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నీలగిరి, ఫిబ్రవరి 21 : చండూర్ మండలం దోనిపాముల గ్రామంలో సర్వే నంబర్ 123లో ఎకరా భూమిని అక్రమించుకుని పట్టాలు చేసి ఇతరులకు విక్రయించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బుధవారం కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలోఎండీ యూనస్‌బాబా, గ్రామస్తులు బాధితులు లు ఉన్నారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(APGVB) రీజనల్ ఆఫీస్, నల్లగొండ.

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలుపబడిన మా శాఖల యందు ఖాతాదారులు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణములు పొందియున్నారు. అట్టి ఋణం మొత్తం సకాలంలో చెల్లించవలసిందిగా నోటీసులు పంపియున్నాము. గడువులోగా ఋణం చెల్లించని కారణంగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములను "ఎక్కడ ఎలాగ ఉన్నవి అలాగే" అనే ప్రాతిపదికపై ఈ క్రింద తెలియజేసిన శాఖలలో (1) ఈదులూరు శాఖకు సంబంధించిన ఆభరణములను ఈదులూరు క్లస్టర్ బ్రాంచిలో, (2) దేవరకొండ శాఖకు సంబంధించిన ఆభరణములను దేవరకొండ క్లస్టర్ బ్రాంచిలో ది.29-02-2024 (గురువారం) సా|| 5-00 గం||లకు వేలం నిర్వహించబడును.

క్ర. సం.	అకౌంట్ నెం.	ఋణగ్రహీత పేరు, తండ్రి / భర్త పేరు, చిరునామా	బరువు గ్రాములలో
		ఈదులూరు శాఖ	
1	73217686740	సూకబత్తిన రాములమ్మ, భర్త: నర్సయ్య, ఇంటి నెం.1-13, మునుకుంట్ల.	35.53
2	73217660947	నర్ల ఉపేంద్ర, తండ్రి: సత్తయ్య, ఈదులూరు	34
3	73205453151	గద్దపాటి కరుణమ్మ, భర్త: యల్లయ్య, ఈదులూరు	13.98
		దేవరకొండ శాఖ	
1	73218275728	రమావత్ నలా, భర్త: పూర్య, టిబి తండా, దేవరకొండ.	38.8

వేలం నియమ నిబంధనలు: (1) వేలం APGVB పైన తెలిపిన క్లస్టర్ బ్రాంచీల యందు జరుపబడును. (2) వేలంలో పాల్గొనదలచినవారు రూ.10,000/- సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను. (3) విజయవంతమైన పోటీదారుడు డబ్బు మొత్తం వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకొనవలెను. (4) ఆభరణములు వేలం సమయములో మాత్రమే తనిఖీ చేసుకొనవలెను. (5) సరియైన విలువ రానిచో లేదా ఏ కారణము లేకుండా వేలం రద్దు చేయుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారం కలదు. మిగతా వివరాలకు ఆయా శాఖల బ్రాంచి మేనేజర్లను సంప్రదించగలరు. (6) వేలం పాడుకున్న వారు అధనంగా 3% జియస్‌టి చెల్లించవలెను.
ఇట్లు: రీజనల్ మేనేజర్, APGVB, రీజనల్ ఆఫీస్, నల్లగొండ